**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల బుధవారం 9 ఏప్రిల్ 2025 పేజీలు : 6 వెల : 2.00


## ప్రధాని మోదీని కలిసిన దుబాయ్ క్రౌన్ ప్రిన్స్



రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం అబుదాబి క్రౌన్ ప్రిన్స్ షేక్ ఖలీద్ బిన్ మహ్మద్ బిన్ జాయెద్ భారత్‌కు వచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలో భారత్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు.ఇరు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక నిర్ణయాలపై ఇద్దరు చర్చించుకున్నారు. అలాగే భారత్ అభివృద్ధిలో దుబాయ్ కీలక పాత్ర పోషిస్తోందని మోదీ తెలిపారు. భవిష్యత్‌లో ఇరు దేశాల మధ్య మరింత బలమైన సహకారం ఉండాలని సూచించారు.రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా సందర్శించే ప్రముఖుడితో విడిగా సమావేశం నిర్వహించారు మరియు తరువాత భారతదేశం రక్షణ రంగంలో గల్ఫ్ దేశంతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉందని, ఇందులో సహ-ఉత్పత్తి మరియు సహ-అభివృద్ధి ప్రాజెక్టులు కూడా ఉన్నాయని అన్నారు.దుబాయ్ క్రౌన్ ప్రిన్స్ హెచ్‌హెచ్ షేక్ హమ్దాన్ బిన్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్‌ను కలవడం ఆనందంగా ఉంది. భారతదేశం-యుఎఇ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో దుబాయ్ కీలక పాత్ర పోషించింది. ఈ ప్రత్యేక పర్యటన మన లోతైన స్నేహాన్ని పునరుద్ఘాటిస్తుంది మరియు మరింత బలమైన దానికి మార్గం సుగమం చేస్తుంది.

## స్వర్ణగిరి శ్రీ నివాసుడికి తిరువీధి ఉత్సవ సేవ..



-అంగరంగ వైభవంగా స్వర్ణగిరీశున్ని నిత్య కళ్యాణ మహోత్సవం...

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా సోమవారం రోజు ఉదయం 10:30 లకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాల , మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.స్వర్ణగిరి క్షేత్రంలో వెంకన్న స్వామి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 2800 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీవారు దేదీప్య మానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శన మిచ్చారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో

### తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు




దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. ఎన్ ఐ ఏ ప్రత్యేక కోర్టు తీర్పును హైకోర్టు సమర్థించింది. పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష సరైనదేనని సంచలన తీర్పునిచ్చింది.2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి, 130 మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఎన్ ఐ ఏ ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## ఆర్టీసీ బస్సుకు తప్పిన పెను ప్రమాదం

### టిప్పర్ ను తప్పించబోయి పొలాల్లోకి




తప్పింది.ప్రయాణికులు క్షేమంగా బయటపడ్డారు. స్థానికులు, ప్రయాణికులు తెలిపిన ప్రకారం.. హన్మకొండ డిపోకు చెందిన ఆర్టీసీ హైర్ బస్సు సోమవారం ఉప్పరపెల్లి అన్నారం రూట్లో వరంగల్?కు బయలు దేరింది. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం సీత్యాతండా శివారులో సీత్యా తండా శివారు మూలమలుపు వద్దకు రాగానే మట్టి లోడ్‌తో వెళ్తా టిప్పర్‌డ్రైవర్‌ఫోన్‌మాట్లాడుకుంటూ స్పీడ్‌గా బస్సుకు ఎదురుగా వచ్చాడు. దీంతో బస్సు డ్రైవర్ షరీఫ్ అప్రమత్తమై చాకచక్యంగా టిప్పర్‌ను తప్పించడంతో బస్సు పొలాల్లోకి దూసుకెళ్లి పెద్ద బండరాయిని ఢీకొట్టి ఆగింది.దీంతో బస్సులోని సుమారు 35 మంది ప్రయాణికులు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. తమ ప్రాణాలను కాపాడిన డ్రైవర్ షరీఫ్‌ను ప్రయాణికులు అభినందించారు. స్పీడ్ గా వచ్చిన టిప్పర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరారు. ఘటనపై పర్వతగిరి ఎస్ఐ ప్రవీణ్‌ను వివరణ కోరగా ఎంక్వైయిరీ చేస్తున్నామని తెలిపారు.


## రూ. 10 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్సై




సూర్యాపేట జిల్లాలో రూ. 10వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు చింతలపాలెం ఎస్సై అంతిరెడ్డి. స్టేషన్ బెయిల్ ఇవ్వడం కోసం స్టేషన్లోనే లంచం తీసుకుంటుండగా మంగళవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. గతంలో పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా 23 అక్టోబర్ 2024లో ఆరుగురు పైన కేసు నమోదు చేయగా.. స్టేషన్ బెయిల్ కోసం ఎస్సై రూ. 15వేలు లంచం డిమాండ్ చేయడంతో ఏసీబీ ని ఆశ్రయించిన నిందితులు. స్టేషన్ లోనే రూ. 10 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. ప్రస్తుతం ఎస్సై అంతిరెడ్డి ఇంట్లో సోదాలు నిర్వహిస్తున్నారు ఏసీబీ అధికారులు. ప్రభుత్వ అధికారులు లంచం ఆశిస్తే ఏసీబీ ని ఆశ్రయించాలని సూచించిన ఏసీబీ అధికారులు.

## లబ్ధిదారులకు రేషన్ కార్డులు

### పంపిణీ : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ గ్రామీణ మండలానికి చెందిన 511 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు.రెండు కోట్లతో మినీ ట్యాంక్ బండ్ లో అభివృద్ధి పనులు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పదేళ్లుగా ఏ ఒక్క లబ్దిదారుడికి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వలేదని ఆరోపించారు. రేషన్ కార్డులు ఇవ్వకపోవడం వల్ల బడుగు బలహీన వర్గాల ప్రజలకు తీరని నష్టం జరిగిందని విమర్శించారు. రేషన్ కార్డు లేకపోవడం తో ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి అందలేదని, రాజీవ్ ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు పేద ప్రజలు వినియోగించుకోలేక పోయారన్నారు.అందువల్ల వారు ఆర్థికంగా కూడా చాలా నష్టపోయారని మండిపడ్డారు. ప్రజాప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఐఎన్టీయుసీ రాములు యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మత్స్యకారుల సంఘం అధ్యక్షులు గంజి ఆంజనేయులు, అవేజ్, తహసీల్దార్ సుందర్ రాజ్, ఎంపిడిఓ కరుణశ్రీ, పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే ఇవ్వాలి



**-తాసిల్దార్ కార్యాలయంలో ఆందోళన చేపట్టిన లబ్ధిదారులు చేగుంట..**
**(మన వార్త ప్రతినిధి రాచర్ల నరేందర్) ఏప్రిల్ 8**

మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో కొంతమంది జాబితాలో పేర్లు ఉన్నవారు నివసిస్తుండగా విషయం తెలుసుకున్న అధికారులు వారిని ఇళ్లల్లో ఉండకూడదని బయటకు పంపించారు దీంతో తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులు ఆందోళన చేపట్టారు. గత ప్రభుత్వం 108 ఇండ్లు నిర్మించి పేద వాడిని గుర్తించి జాబితా తయారు చేశారు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలో పేర్లు వచ్చినప్పటికీ వారికి ఇంకా అధికారికంగా ఇంకా ఇవ్వ లేదు అని. అలాగే వారికి కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో వారు అనధికారికంగా ఉంటే రెవెన్యూ సిబ్బంది మీకు పర్మిషన్ లేదంటూ వారిని బయటికి పంపిస్తున్నారు. దీనితో చేసేదేమి లేక లబ్ధిదారులు అందరు తహసీల్దార్ ఆఫీస్ కి వచ్చి ఆందోళన చేపట్టారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే మాకు ఇవ్వాలని లేని యెడల మాకు చావే శరణ్యమని అన్నారు. ఇప్పుడు మమ్మల్ని బయటికి పంపిస్తే మేము ఎక్కడ తల దాచుకునేదనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు మాకు ఎలాంటి స్వంత ఇండ్లు లేవని కావున మాకు జాబితాలో వచ్చిన పేర్ల ప్రకారం తక్షణమే ఇండ్లు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ఈ విషయం లో తహసీల్దార్ శ్రీకాంత్ ను వివరణ అడుగగా లబ్ధిదారుల గురించి గతంలో లిస్టు ఓకే చేశారు కానీ దానిలో కొన్ని సమస్యలు ఉన్నాయనీ. అలాగే దానిని ఇప్పటివరకు సదరు గుత్తాదారు ప్రభుత్వానికి అప్ప చెప్పలేదనీ. గుత్తాదారు ప్రభుత్వానికి అప్పజెప్పిన తర్వాత అధికారుల నిర్ణయం ప్రకారం లబ్ధిదారులను మళ్ళీ ఎంపిక చేయడం జరుగుతుంది. దాని ప్రకారం లబ్ధిదారులు అందరికీ ఇవ్వడం జరుగుతుందన్నారు అప్పటివరకు ఎవరు కూడా అక్రమంగా డబల్ బెడ్ రూమ్ ఇళ్లలోకి వెళ్లకూడదని ఆయన సూచించారు.

# యువకుడిని హత్య చేసిన నేరస్థులు అరెస్టు



**జహీరాబాద్, ఏప్రిల్ 8 (మన వార్తా):** గత రెండు రోజుల క్రితం ఓ యువకుడిని హత్య చేసిన హంతకులను జహీరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. జహీరాబాద్ డిఎస్పీ కె రామ్మోహన్ రెడ్డి మీడియాకు తెలిపిన హత్య సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలం ధనాసిరి గ్రామానికి చెందిన మృతుడు మహమ్మద్ అబ్బాస్ అలీ తండ్రి సత్తార్ షా (25) ఆటో డ్రైవర్ గత కొంత కాలంగా అదే గ్రామానికి చెందిన ఖలీల్ షా తల్లికి ఫోన్ చేస్తూ బూతు మాటలు తిడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఇట్టి విషయమై నేరస్తుడు ఖలీల్ షా, మృతుడైన అబ్బాస్ అలీ కి పలు మార్లు వారించినా ప్రవర్తన మార్చుకోలేదు. కక్ష పెంచుకున్న ఖలీల్ షా తన స్నేహితుడు మెహతాబ్ బిస్తి తండ్రి ఆమెర్ కు విషయం చెప్పి అబ్బాస్ ను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకున్నాడు. ఈ నెల 6 న సాయంత్రం మహమ్మద్ అబ్బాస్ అతని స్నేహితులు షేక్ అక్బర్ అలీ, హకన్ అలీ, బాబర్, టిల్లు లు కలసి ఫాంహౌస్ లో విందు కొరకు వంట చేస్తుండగా, నేరస్తుడు ఖలీల్ షా, మహమ్మద్ బిస్త్ మోటార్ సైకిల్ పై వచ్చి కత్తులతో అబ్బాస్ అలీ పై దాడి చేసి విచక్షణ రహితంగా నరికి చంపినట్లు డిఎస్పీ పేర్కొన్నారు. అడ్డుగా వచ్చిన షేక్ అక్బర్ అలీ మొఖం పై బీర్ బాటిల్ తో కొట్టి గాయ పరిచి, పారిపోతూ శేఖర్ అనే వ్యక్తి ని దారిలో అడ్డగించి ఏర్ గన్, మర్డర్ చేసిన కత్తులు చూపించి, బెదిరించి అతని మోటార్ సైకిల్ లాక్కుని పారిపోయారు. ఏప్రిల్ 8 మంగళవారం రోజు పుకట్ నగర్ లో మెహతాబ్ ఇంటివద్ద ఉండగా సమాచారం అందుకున్న పోలీసులు ఇద్దరు నేరస్తుయాలను అరెస్టు చేసినట్లు తెలిపారు. హత్య జరిగిన రెండు రోజుల్లో నేరస్తులను పట్టుకున్నందుకు సిఐ ఎస్ శివలింగం ను, చిరాగ్ పల్లి ఎస్ఐ కె రాజేందర్ రెడ్డి ని, హెడ్ కానిస్టేబుల్ నర్సింలు ను, కానిస్టేబుల్ లు ఒందేవ్, ఆనంద్ లను డిఎస్పీ అభినందించారు.

# మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**వేములవాడ , ఏప్రిల్ 08 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

రాజన్న సిరిసిల్ల రెండవ బైపాస్ చంద్రంపేట ఎక్స్ రోడ్ వద్ద ప్రమాదం, కారు, బైక్ ఢీ, ఇద్దరు యువకులకు గాయాలు, అధికారిక పర్యటన నిమిత్తం వెళ్తున్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన చూసి తన వాహనాన్ని ఆపారు. గాయపడిన యువకులను అంబులెన్స్ లో జిల్లా ఆసుపత్రికి తరలించారు.ప్రమాద ఘటన స్థలంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్నాయని,అవి నిరంతరం పని చేసేలా చూడాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

## బీఎస్పీ పార్టీ చుంచుపల్లి మండల అధ్యక్షుడిగా. నర్సింగోజు విష్ణువర్ధన్ ఎన్నిక



**-బీఎస్పీ పార్టీలోకి ఆహ్వానించిన కొత్తగూడెం నియోజవర్గ అధ్యక్షులు కురిమిళ్ళ శంకర్..**
**కొత్తగూడెం ఆర్సి ఏప్రిల్ 8 (మన వార్త )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని. బాబు క్యాంపు లో నివాసముంటున్న. నర్సింగోజు విష్ణువర్ధన్. ఈరోజు కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ కురుమళ్ళ శంకర్ ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీలో చేర్చడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కొత్తగూడెం నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీని ముందుకు తీసుకుపోవడానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని. ఈ నియోజకవర్గంలో బీఎస్పీని ముందు నడిపించడంలో కురుమేల్ల శంకర్ నాయకత్వంలో పనిచేస్తానని. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలను ఒక తాటిపైకి తీసుకురావడానికి నా వంతు కృషి చేస్తానని. ఈ నియోజకవర్గంలో బి బి ఎస్ పి పార్టీని బలోపేతం చేయడంలో ముందు ఉంటానని. బీఎస్పీ పార్టీ ఏ పిలుపునిచ్చినా గాని. సాయ శక్తుల పని చేస్తానని. ఈ సందర్భంగా వారు అన్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు. జాతీయ నాయకురాలు. మాయావతి. రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్.కి జిల్లా అధ్యక్షులు. తడికల శివకుమార్. కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షులు కురుమళ్ళ శంకర్. కొత్త గూడెం నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్. జక్కుల పాల్గొన. ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో. జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కార సాధనకై. రాష్ట్ర నాలుగో మహాసభలు.విజయవంతం చేయండి



**-బీఎస్పీ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షులు. కురుమళ్ళ శంకర్. ఆధ్వర్యంలో పాంప్లెట్ ఆవిష్కరణ..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 8 మన వార్తా ప్రతినిధి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని. బీఎస్పీ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో. ఈరోజు బీఎస్పీ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కురుమల శంకర్ ఆధ్వర్యంలో. జర్నలిస్టుల హక్కుల సాధనకై రాష్ట్ర నాలుగో మహాసభలు విజయవంతం చేయాలని. ఈరోజు కరపత్రం రిలీజ్ చేయడమైనది. ఈ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొన్న సమస్యలపై. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు. జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డు. జర్నలిస్టులకు హెల్త్ కార్డు మంజూరు చేయాలని. లేనిపక్షంలో. రాష్ట్ర మహాసభల్లో. తీర్మానించి. ఉద్యమాలకు ఉద్యమాలకు శ్రీకారం చుడతామని. ఆయన అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో. బీఎస్పీ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కురుమేల్ల శంకర్. కొత్తగూడెం నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ జక్కులు పాల్గొన. మీడియా అకాడమీ జిల్లా అధ్యక్షులు. దాసరి సాంబశివరావు. బీసీ సంఘం నాయకులు. ఆముదాల బాలకృష్ణ. బీసీ సంఘం నాయకులు. జక్కుల సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్జీటీ ఉపాధ్యాయులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని వినతి



**జహీరాబాద్, ఏప్రిల్ 8 (మన వార్తా):** ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఎన్నికల్లో, ఇతర సర్వేలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఎస్జీటీ యూనియన్ నాయకులు జహీరాబాద్ తహసీల్దారుకు వినతి పత్రం అందించారు. మంగళవారం తహసీల్దారు దశరథ్ ను కలిసిన ఉపాధ్యాయులు కుల గణన సర్వే రెమ్యూనరేషన్ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇట్టి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తహసీల్దారు అన్నారు. కార్యక్రమంలో ఎస్జీటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల కిష్టయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల అమృత్, జిల్లా ఉపాధ్యక్షులు యండి యూసుఫ్, జిల్లా కార్యదర్శి శివకుమార్, జహీరాబాద్ మండల్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ శివ శేఖర్, మండల అధ్యక్షులు విశ్వనాథ్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి దయాకర్, టౌన్ అధ్యక్షులు యండి షఖీల్, నాయకు లు కిషన్ బానోత్, ఆర్ పాండు, తిప్పరాజ్, మల్లేశం పాల్గొన్నారు.


# బీఎస్పీ పార్టీ సుజాత నగర్ మండల అధ్యక్షుడిగా గుగులోతువీరన్న ఎన్నిక



**-బీఎస్పీ పార్టీలోకి ఆహ్వానించిన. కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షులు. కురుమళ్ళ శంకర్..**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 8 (మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సుజాతనగర్ మండల కేంద్రంలోని. మాల పల్లి గ్రామానికి చెందిన. గూగుల్లోతి వీరన్న. ఈరోజు కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్. కురుమేల శంకర్ ఆధ్వర్యంలో. బీఎస్పీ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బహుజనులు రాజాధికారం రావాలంటే. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు బిఎస్పి పార్టీలో చేరి. పార్టీని బలోపేతం చేయాలని. ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గుగులోత్ వీరన్న మాట్లాడుతూ. నాపై నమ్మకంతో. పార్టీలో ఆహ్వానించి. నన్ను మండల అధ్యక్షుడిగా చేసినందుకు. జాతీయ నాయకురాలు. మాయావతి కి. రాష్ట్ర అధ్యక్షులు. మంద ప్రభాకర్.కి బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు. తడికల శివకుమార్. ధన్యవాదాలు తెలియజేశారు. బిఎస్పి పార్టీ ముందుకు తీసుకుపోవటానికి. నా వంతు కృషి చేస్తానని. భద్రాద్రి ఏజెన్సీ ప్రాంతంలో. ఎస్టీలను ఒక తాటిపై తీసుకురాటానికి. నా వంతుగా. పార్టీ కార్యక్రమాల్లో ముందు ఉంటానని. పార్టీ ఏ పిలుపునిచ్చిన. పార్టీకి అనుగుణంగా పని చేస్తానని. కొత్తగూడెం నియోజకవర్గంలో. పార్టీని ముందు ఉండి నడిపియటానికి. సాయి శక్తుల పని చేస్తానని వారన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో. నియోజకవర్గ అధ్యక్షులు. కురుమళ్ళ శంకర్. బీఎస్పీ పార్టీ నియోజకవర్గ. వైస్ ప్రెసిడెంట్. జక్కుల పాల్గొన్న. చుంచుపల్లి మండల అధ్యక్షులు. నర్సిం గోజు. విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# వెంటనే డంపింగ్ యార్డ్ పనులు నిలిపివేయాలి: హైడ్రా కమిషనర్ రంగనాథ్




**మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 8 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ జిహెచ్ఎంసి 133 డివిజన్ మచ్చ బొల్లారంలోని హిందూ స్మశాన వాటికను హైడ్రా కమిషనర్ రంగనాథ్ సందర్శించారు.ఇటీవల స్మశాన వాటికను డంపింగ్ యార్డ్ గా మారుస్తున్నారని, పలు నిర్మాణాలు చేపడుతున్నారని కాలనీవాసులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో రంగనాథ్ స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించారు. హిందూ స్మశాన వాటిక కోసం కేటాయించిన స్థలాన్ని కబ్జా చేస్తూ డంపింగ్ యార్డ్ గా మార్చేందుకు ప్రయత్నించడం సరికాదని అన్నారు.హిందూ స్మశాన వాటికలో ఎట్టి పరిస్థితులలో డంపింగ్ యార్డ్ తో పాటు నిర్మాణాలు చేపట్టవద్దని అల్వాల్ మునిసిపల్ డిప్యూటీ కమిషనర్ కు రంగనాథ్ సూచించారు. డంపింగ్ యార్డ్ కోసం కేవలం రెండెకరాల స్థలాన్ని మాత్రమే కేటాయించారని దాదాపు 5 ఎకరాల లో డంపింగ్ చేయడం సమంజసం కాదని అన్నారు.గత 24 రోజులుగా హిందూ స్మశాన వాటికను రక్షించాలంటూ కాలనీవాసులు ఆందోళన చేస్తున్న విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు తన దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. స్థానికంగా ఉన్న ప్రజలకు డంపింగ్ యార్డ్ మూలంగా సమస్యలు తలెత్తుతున్నట్లు వెంటనే డంపింగ్ యార్డ్ పనులు నిలిపివేయాలని అన్నారు.

# మహిళా సంఘాల ద్వారా ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు చర్యలు, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**-ప్రతి మండలంలో 2 షాపుల చోప్పున ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం...**
**వేములవాడ , ఏప్రిల్ 08 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

మహిళా సంఘాల ద్వారా ఎరువుల, విత్తనాల డీలర్ షిప్ దుకాణాల ఏర్పాటు పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్, మహిళా సంఘాల ద్వారా ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మహిళా సంఘాల ద్వారా ఎరువుల, విత్తనాల డీలర్ షిప్ దుకాణాల ఏర్పాటు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, జిల్లాలోని మహిళా సంఘాలలో అర్హులైన వారిని గుర్తించి వారిచే ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఎరువులు విత్తనాల షాపులు నడిపే వారికి బీఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీ లేదా డిప్లమా, స్వంత గోడౌన్ లేదా అద్దెకు తీసుకున్న గోడౌన్ , ఎరువులు, విత్తనాల లైసెన్స్ సర్టిఫికెట్ అవసరం ఉంటుందని అన్నారు.మహిళా సంఘాలకు ఎరువులు, విత్తనాల డీలర్ షిప్, షాపుల ఏర్పాటు అవసరమైన లైసెన్స్ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘం పూర్తి వివరాలు తీసుకుని ఎరువులు, విత్తనాల షాప్ ఏర్పాటు లైసెన్స్ కోసం మండల వ్యవసాయ అధికారినీ సంప్రదించాలని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రతి మండలంలో 2 ఎరువులు , విత్తనాల షాపులు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటయ్యేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఎరువులు, విత్తనాల షాప్ ఏర్పాటుకు అవసరమైన గోదాం తో కూడిన భవనాల అద్దె స్వీకరించాలని అన్నారు. మహిళా సంఘాల్లో బీఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీ లేదా డిప్లమా సర్టిఫికెట్ ఉన్న మహిళలు ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు ముందుకు వస్తే వారికి అవసరమైన లైసెన్స్ సర్టిఫికెట్ వ్యవసాయ శాఖ అధికారులు అందిస్తారని కలెక్టర్ తెలిపారు. రాబోయే పంట సీజన్ ముందు ఈ షాప్ ల ఏర్పాటు చేస్తే ఎరువుల కేటాయింపు జరుగుతుందని అన్నారు. ఈ - పాస్ యంత్రాల ద్వారా ఎరువుల విక్రయం గురించి శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, డిఏఓ అఫ్జలి బేగం, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్, వివిధ మండలాల ఏ.పీ.ఎం.లు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అగ్రహారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం



**–ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు నార్ల రాజేశం..**

**వేములవాడ, ఏప్రిల్ 08 (మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి)**
వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయ 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీదేవి భూదేవి వెంకటేశ్వర స్వామి కళ్యాణం వేద మంత్రోచ్చారణలతో వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి భక్తి శ్రద్ధలతో స్వామి వారి కల్యాణ తంతును వీక్షించి పునీతులయ్యారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు నార్ల రాజేశం, అయ్యగారు సీతారామస్వామి, ఆలయ దాతలు, భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యను పరిష్కరించాలని అప్పం శ్రావణ్ డిమాండ్




**జహీరాబాద్, ఏప్రిల్ 8 (మన వార్తా):** జహీరాబాద్ లో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్తు అంతరాయ సమస్యను పరిష్కరించాలని బిజెపి సీనియర్ నాయకులు అప్పం శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. జహీరాబాద్ పట్టణంలో తరచూ తలెత్తుతున్న విద్యుత్ అంతరాయ సమస్యను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. విద్యుత్ డిమాండ్ పెరిగిన నేపథ్యంలో సరఫరాలో అంతరాయం ఏర్పడితే, అదనంగా మరో సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి విద్యుత్తు సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా వ్యవస్థను అభివృద్ధి చేసి ప్రజలకు నిరంతర విద్యుత్తును అందించాలని అన్నారు.

## నిరుపేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న సానీక్ష ఫౌండేషన్



**–బీటెక్ చదువుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన ప్రేమలత కు కంప్యూటర్ అందజేత..**

**చిన్న శంకరంపేట (మన వార్త ప్రతినిధి రాచర్ల నరేందర్)**
చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ తండాకు చెందిన రాజు రోజువారి కూలీగా పని చేస్తూ తన కూతురును చదివిస్తున్నాడు చదువులో మంచి ప్రతిభ ఉన్న ప్రేమలత బి వి ర్ ఐ టి కాలేజీ లో బీటెక్ చదువుకుంటుంది. బీటెక్ కోర్స్ కొనసాగించడానికి కంప్యూటర్ తప్పనిసరిగా కావాలని కాలేజీ యాజమాన్యం సూచించడంతో ఈ విషయాన్ని తన తల్లి తండ్రులను అడగడంతో ఇప్పించలేని స్థితిలో ఉండడం వలన ఇబ్బంది పడుతూ సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు డా డి శివ ద్రుష్టి కి విద్యార్థిని ప్రేమలత తీసుకెళ్ళి ఉన్నత చదువులకు సహకారం అందించండి అని కోరడం తొ వెంటనే స్పందించి హైదరాబాద్ కు కాచిగూడ, అహిల్య ఉమెన్ ఫౌండేషన్, వారి సహకారం తొ సానీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ రోజు ఖాజాపూర్ తండాలో లాప్టాప్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లొ సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు శివ,ఫీల్డ్ ఆఫీసర్ రవి,మాజీ స్కూల్ చైర్మన్ సురేష్, రాంచరణ్ పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ సిఎస్ఆర్ పథకం ద్వారా డిఆర్డిఏకి ఏసిల విరాళం



**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**
సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు కెనరా బ్యాంక్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డిఆర్డిఏకు రెండు ఎయిర్ కండీషనర్ (ఎసి) యూనిట్లు అందజేయడం జరిగింది. డిఆర్డిఏ సూచనల మేరకు..ఈ ఎసిలను ఇందిర మహిళ శక్తి కాంటీన్ "ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కార్యాలయం" ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రయోగశాలలో ఏర్పాటు చేశారు. దీని వల్ల మహిళా శక్తి కాంటీన్లో పని చేసే ఉద్యోగులకు , వినియోగదారులకు అను కూలమైన వాతావరణం కలుగు తుండగా , ఆసుపత్రి ప్రయోగశాలలో నమూనాల నిల్వ మరియు నిర్వహణకు అను కూలిస్తాయి. కెనరా బ్యాంక్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమం ఉద్దేశిస్తూ డిఆర్డిఎ నాగిరెడ్డి కెనరా బ్యాంకు అధికారులను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ తరహా సిఎస్ఆర్ కార్యక్రమాలు సామాజిక సేవకు మంచి ఉదాహరణగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కే.శివరామకృష్ణ , కెనరా బ్యాంకు భువనగిరి చీఫ్ మేనేజర్ మిథిన్ రాజ్ , బ్యాంకు అధికారులు , డిఆర్డిఏ అధికారులు , హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్



**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య మంగళవారం రోజు ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి , పిఎసిఎస్ చైర్మన్ రామిడి రామిరెడ్డి , పిసిఎస్ డైరెక్టర్లు రైతులు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మాసాయిపేట నా సొంత గ్రామం లాంటిదని , వ్యవసాయం చేసిన ఏ రైతు కూడా ఇబ్బంది పడకుండా ఉండాలని రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని త్వరిత గతిన కొనుగోలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. రైతులు అమ్మిన మూడు రోజుల్లోనే వారి ఖాతా లోకి..డబ్బులు జమ చేసే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గతంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని గుర్తు చేశారు. అలాంటి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర కల్పిస్తున్నామన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడద్దని , రైతులకు ఈ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. మాసాయిపేట చెరువులోకి నీరు తీసుకొని రాలేదని ప్రతిపక్షాలు చిల్లర మల్లర రాజకీయాలు చేస్తూ మద్యం మత్తులో సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని ఈ సమంజసం కాదని అన్నారు. ఎంత డబ్బు ఖర్చైనా మాసాపేట చెరువులో నీరు నింపి ఈ గ్రామ రైతుల కాళ్లు కడుగుతామని అన్నారు.

## రాజన్న ఆలయ విస్తరణకు శ్రీకారం..



**–ఉన్నత అధికారులతో హైదరాబాద్ లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక సమావేశం..**
**–జూలై నుండి ఆలయ విస్తరణ పనులు ప్రారంభం..**
**–15న తుది ప్రణాళిక తయారీకి వేములవాడ రానున్న ఉన్నతాధికారులు..**

**వేములవాడ , ఏప్రిల్ 08 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
మంగళవారము హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధ్యక్షతన శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ విస్తరణ పనులపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఓఎస్డీ సోమరాజు సమక్షములో సమావేశము నిర్వహించి కమిషనర్ శ్రీధర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ హాజరైన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలను చర్చించి పలు నిర్ణయాలను తీసుకున్నట్లు తెలిపారు. వారు మాట్లాడుతూ ఆర్కిటెక్ట్ చే తయారు చేయబడిన ఆలయ విస్తరణ పనులకు సంబంధించిన నమూనాను పరిశీలించి కొన్ని మార్పులు, చేర్పులు రెండు రోజులలోగా చివరి ప్లాన్ తయారు చేయవలసిందిగా ఆర్కిటెక్ట్ ను ఆదేశించినారు. ఇట్టి పనులు చేపట్టుటకు ఆర్.బి శాఖ మరియు దేవాదాయ శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయుటకు నిర్ణయించనైనదని తెలిపారు. ఈ నెల 15 తేదిన కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఆర్.బి అధికారులతో పాటు కలిసి వేములవాడ ఆలయ పర్యటన చేయుటకు నిర్ణయించినారు. క్షేత్రస్థాయి పర్యటన చేసిన తదుపరి చివరి ప్లాన్ పైన తగు సూచనల విషయములో మరోసారి శృంగేరీ పీఠం వారి వద్దకు వెళ్ళుటకు నిర్ణయించినట్లు తెలిపారు.ఈ నెల 20 తేది లోపు పీఠాధిపతి సూచనలు తీసుకొని ఈ నెల 21వ తేదీన టెండరు ప్రక్రియ చేపట్టుటకు ఆర్.బి శాఖ అధికారులను ఆదేశింనట్లు పేర్కొన్నారు.రాజన్న దర్శనాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, రాజన్న దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బంది కలిగించకుండా జూన్ 15 నుండి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయములో భక్తులకు దర్శనములు, అభిషేకములు, అన్నపూజాలు, కోడె మొక్కుబడి మొదలగునవి జరిపించుటకు నిర్ణయించినట్లు తెలిపారు.జూన్ 10 లోపు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయము వద్ద భక్తుల సౌకర్యార్థము క్యూలైన్లు ఏర్పాటు మరియు వేద పాఠశాల ముందు స్థలములో శృంగేరీ శంకర మటం ఖాళీ స్థలములో తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసి అభిషేకములు, నిత్య కళ్యాణము మొదలనునవి నిర్వహించుటకు వీలుగా తగు ఏర్పాట్లు చేయుటకు ఆలయ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశములో రాజేశ్వర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ (సివిల్), ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ స్థపతి, దుర్గాప్రసాద్, ఆలయ ఈవో కే వినోద్,. టి రాజేష్, రఘునందన్, శరత్ కుమార్, సురేష్ అర్చకులు దేవస్థానము వారు పాల్గొన్నారు.

## బండపల్లిలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం..




**–రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి, ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి..**
**–నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు న్యాత నవీన్..**

**వేములవాడ , ఏప్రిల్ 08 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
ఏఐసీసీ అలాగే టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు వేములవాడ నియోజకవర్గ, శాసనసభ్యులు ప్రభుత్వ విప్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఆది శీనివాస్, ఆదేశాల మేరకు జై బాపు, జై భీమ్ ,జై సంవిధాన్, అనే కార్యక్రమాన్ని చేపట్టారు. చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతపంటి రామస్వామి అధ్యక్షతనలో మంగళవారం రోజున బండపల్లి గ్రామం నుండి జోగాపూర్ వరకు పాదయాత్ర చేసుకుంటూ ప్రభుత్వం చేపట్టినటువంటి అన్ని పథకాలను ప్రతి గ్రామంలో ప్రజలకు యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు న్యాత నవీన్ వివరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మనమందరం కూడా కాపాడుకోవాలని రాజ్యంగ పరిరక్షణ గురుంచి ప్రజలకు హితోబోధ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిరిసిల్ల జిల్లా కార్యక్రమ ఇంచార్జ్ అవేజ్, చందుర్తి మండల ఇంచార్జ్ సంగీతం శీనివాస్, అలాగే మరో ముఖ్య అతిథి తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ ఆంక్ష రెడ్డి, జిల్లా అధ్యక్షులు కౌడగాని వెంకటేష్, నూతనంగా ఎన్నికైన ఆర్టిఏ నెంబర్ సంగీతం శ్రీనాథ్, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ, జనరల్ సెక్రటరీలకు, అసెంబ్లీ కమిటీకి, మండల అధ్యక్షులకు,అలాగే చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు నాయకులకు కార్యకర్తలకు న్యాత నవీన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చురుగ్గా సాగాలి



**–హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య..**

**హసన్ పర్తి ఏప్రిల్ 08(మనవార్త ప్రతినిధి):** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు చురుగ్గా సాగేలా చూసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం పెంబర్తి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.గ్రామంలో నిర్మాణంలో ఉన్న లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తయ్యేలా చూసుకోవాలన్నారు. నిర్మాణ పనులకు సంబంధించి దశల వారీగా లబ్ధిదారులకు చెల్లింపులు అవుతాయి కనుక నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తయిన ఇండ్లకు సంబంధించి బిల్లుల చెల్లింపునకు రికార్డులు సమర్పించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.అనంతరం ఇదే గ్రామంలోని రేషన్ షాప్ ను కలెక్టర్ సందర్శించారు. ఇప్పటి వరకు ఎంత మందికి సన్న బియ్యం పంపిణీ జరిగిందని, ఇంకా ఎంత మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయాల్సి ఉందని సదరు డీలర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి లబ్ధిదారుకు సన్న బియ్యం పంపిణీ అందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి రవీందర్,స్థానిక తహసిల్దార్ చల్లా ప్రసాద్, ఇంచార్జి ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతాం



**–జై బాబు,, జై భీమ్,, జై సంవిధాన్,మండల కోఆర్డినేటర్ జూకంటి రాజా గౌడ్.**

**చేగుంట(మన వార్త ప్రతినిధి రాచర్ల నరేందర్) ఏప్రిల్ 8**
ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ తలపెట్టిన జై బాబు.. జై భీమ్,, జై.. సంవిధాన్ కార్యక్రమానికి నార్సింగ్ మండల కోఆర్డినేటర్ గా జూకంటి రాజగౌడు ను నియమించారు, ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కు కాంగ్రెస్ నాయకులకు నూతనంగా నియామకమైన జూకంటి రాజా గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమము ను నార్సింగ్ మండలం లో త్వరలో తలపెట్టే కార్యక్రమాని మండల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధుల సహకారంతో విజయవంతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరిస్తామన్నారు. నాటినుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ముందుండి పనిచేస్తున్న కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఏఐసిసి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుండి నడిపిస్తామన్నారు. బిజెపి కొంతమంది పెట్టుబడుదారుల కోసం ప్రభుత్వ సంస్థలను పెట్టుబడుదారులకు దారా దత్తం చేస్తుందని విమర్శించారు. దేశంలో ప్రజావసరాల నిమిత్తం కాంగ్రెస్ పార్టీ కూడా పెట్టిన ఆస్తులను అంబానీ ఆదానీల వశం చేయడానికి చేస్తున్న బిజెపి విధానాలను ప్రజలకు వివరిస్తామన్నారు. మహాత్మా గాంధీ స్వాతంత్ర ఉద్యమం చరిత్రను చేరిపివేసే విధంగా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కేందుకు కుట్ర చేస్తుందని పేర్కొన్నారు. అట్టి ప్రయత్నాలను ప్రజల మద్దతు తీసుకొని కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటామని తెలిపారు. దేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాల కోసం ఆనాడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని దానికి అందరూ సహకరించాలని కోరారు.

## గ్యాస్ ధర పెంచడానికి నిరసిస్తూ సీపీఐ ఆందోళన



**-ఆటోపై గ్యాస్ ఏర్పాటు చేసి తాడు కట్టి నిరసన..**

**శంకరపట్నం:ఏప్రిల్08(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం కేంద్రంలో మంగళవారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరను రూ.50 రూపాయలు పెంచడాన్ని సామాన్యులపై భారం అవుతుందని సీపీఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆరోపించారు. ఆటోపై గ్యాస్ సిలిండర్ ఏర్పాటు చేసి తాడు కట్టి అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ వరకు సీపీఐ నాయకులు తాడుతో లాగి నిరసన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రూ.500 కే గ్యాస్ ధర ఇస్తుండగా సామాన్యులపై భారం పడే విధంగా కేంద్రం 50 రూపాయలు పెంచడాన్ని నిరసిస్తూ.. కరీంనగర్-వరంగల్ రహదారిపై సీపీఐ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో గోదారి లక్ష్మణ్, బిక్షపతి,మొగిలి,కుమార్, పోచయ్య,సత్తయ్య,శ్రీనివాస్, రవి,మురళి,నగేష్,సుకుమార్, షాకీర్,ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

## సామాన్యులతో కలిసి సమ భోజనం చేసిన సంపన్నులు



**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**

**-యాదాద్రి భువనగిరి జిల్లా అధికారులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

పేద ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్నీ తీసుకొచ్చిందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళ వారం రోజు భువనగిరి పట్టణం లోని తారక రామ్ నగర్ లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ హనుమంతరావు , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి , జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , పుష్పలత నివాసంలో సన్న బియ్యంతో వండిన భోజనం చేశారు. ఈ సందర్భంగా భువనగిరి శాసన సభ్యులు మాట్లాడుతూ పేద వారు సంతోషంగా కడుపు నిండా భోజనం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశంలోని ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో మొదటి సారిగా ప్రారంభించారన్నారు. పేద , ధనిక అనే బేధాలు లేకుండా అందరికీ ఒకే రకమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఒక్కో మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి ఆర్థికంగా ముందుకు వెళ్లాలనదే ప్రభుత్వం యొక్క ఉద్దేశం అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద కుటుంబం అయిన పుష్పలత ఇంట్లో భువనగిరి శాసన సభ్యులతో కలిసి భోజనం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 515 రేషన్ దుకాణాల్లో 2 లక్షల 17 వేల మంది రేషన్ కార్డు లబ్ధి దారులకు ఈ సన్న బియ్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. సన్న బియ్యం వచ్చాక ప్రతి పేద కుటుంబం సంతృప్తిగా కడుపు నిండా తింటున్నామని పుష్పాలత సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఇంట్లో రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యాన్ని అందించాలన్న చారిత్రాత్మక పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. సన్న బియ్యంతో పాటు ప్రభుత్వం అందిస్తోన్న అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని , అభివృద్ధి సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు , సివిల్ సప్లై మేనేజర్ శ్రీనివాస్ , సివిల్ సప్లై అధికారి వనజాత , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ...



**-రూ 13465 కోట్లతో కాంగ్రెస్ ప్రభుత్వ సాహసోపేత నిర్ణయం..**

**-ప్రతి పేదోడు కన్న కలలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం..**

**-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి ...**

**గజ్వేల్ ఏప్రిల్ 08 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ సంక్షేమ పథకం కాదని, పేద వర్గాలకు ఒక వరం లాంటిదని సిద్దిపేట డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ లోని మాజీ వార్డు సభ్యులు గుంటుకు లక్ష్మి శ్రీనివాస్ గృహంలో రేషన్ సన్న బియ్యంతో వండిన అన్న%శీ% లబ్ధిదారులతో కలిసి బుజించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత వర్గాలు భుజించే సన్న బియ్యం పేద వర్గాలకు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుండగా, దేశంలో సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే సాధ్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నప్పటికీ రూ 13465 కోట్ల భారం పడుతున్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అయితే ఈ నెలాఖరులో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డుల పంపిణీ జరగబోతుండగా, మంచి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించి ఆశీర్వదించాలని చెప్పారు. దేశంలోనే తొలి ప్రయత్నంలోనే సీఎం రేవంత్ రెడ్డి వివిధ పథకాలను ప్రారంభించి సక్సెస్ అవుతుండడం ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నట్లు ఎద్దేవా చేశారు. దొడ్డు బియ్యం పంపిణీ దుర్వినియోగం అవుతున్నట్లు ఆరోపణల నేపథ్యంలో గొప్ప పథకాన్ని చేపట్టగా, అధికారం చేపట్టిన కేవలం 16 నెలల్లోనే సీఎం రేవంత్ రెడ్డి పేద వర్గాల దైవంగా నిలిచినట్లు స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని ఇప్పుడు చేసే సత్తా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని, ప్రజలను మభ్యపెట్టి మోసగించడం తమకు ఎన్నడూ వర్తించదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేదోడు కన్న కలలను నిజం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు గుంటుకు మల్లేశం, ఆంజనేయులు, సుఖేందర్ రెడ్డి సమీర్, మొనగారి రాజు, రాములు గౌడ్, కరుణాకర్ రెడ్డి, యాదగిరి, వూడే%శీ% సారిక శ్రీనివాస్ రెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ సి యు మీద పెట్టిన పోస్టును కిషన్ రెడ్డి తీసివేశారు..




**-కిషన్ రెడ్డిని చూసి మిగతా వారు కూడా పోస్ట్ లు డిలీట్ చేశారు...**

**-గాంధీభవన్ ప్రెస్ మీట్ లో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి.**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం కోర్టులో కేసు వేయగానే కిషన్ రెడ్డి హెచ్ సి యూ మీద పెట్టిన పోస్ట్ లు డిలీట్ చేశారు.కిషన్ రెడ్డిని చూసి మిగతా వాళ్లు కూడా పోస్ట్ లు డిలీట్ చేశారని గాంధీభవన్ లో విలేకరుల సమావేశంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కేసు వేయగానే కేటీఆర్ నెగిటివ్ పాలిటిక్స్ , నెగిటివ్ పాలసీలు అంటున్నాడు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం , సన్నబియ్యం పంపిణీ , రైతు రుణమాఫీ చేయడం..తప్పుడు పాలిసినా కేటీఆర్ చెప్పాలి.ఏఐతో లేని బొమ్మలను క్రియేషన్ చేసి దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని హేళన చేయాలని చూస్తున్నారు.ప్రజలను రెచ్చగొట్టడానికి లేనివి.. ఉన్నవిగా కల్పించి చూపిస్తున్నారు.కేటీఆర్ పెట్టిన ఫొటోలతో కిషన్ రెడ్డీ లాంటి కేంద్ర మంత్రులు ఇరుక్కుంటున్నారు. 2024 లో జీఎస్టీ 42 వేల 488 కోట్లు వచ్చింది. గతంలో కంటే 8 శాతం జిఎస్టి గ్రోత్ పెరిగింది. బీజేపీ పాలిత ప్రాంతాల కంటే తెలంగాణలో మరింత పెరిగింది. కవిత తీహార్ జైలు నుండి వచ్చాక బయట కనిపించాలని ఏదో ఒకటి మాట్లాడుతుందన్నారు. జ్యోతి రావు పేరు పెట్టాలని కవిత అనడం ఆశాస్పదంగా ఉంది. మీ అయ్యా కేసీఆర్ కట్టిన రాజభవనం (ప్రగతి భవనాన్ని) కంచె కూల్చి జ్యోతి రావు పూలే పేరు పెట్టింది నిజం కాదా. కేసీఆర్ లాగా ఏక పాత్రాభినయం కాంగ్రెస్ చేయట్లేదు.బండి సంజయ్ తెలంగాణకు రాగానే కార్పొరేటర్ అవుతారు.బండి సంజయ్ సిబిఐ విచారణ చేస్తాం అంటున్నారు. 2003 లో ప్రధాని ఎవరూ.వాజ్ పేయ్ , సీఎం చంద్రబాబే కదా..? సిబిఐ కాదు సిబియన్ (చంద్ర బాబు నాయుడు) విచారణ చేపట్టాలి.ఒకవేళ విచారణ చేస్తే ఐఎన్ జి సంస్థ ఓనర్ బిల్లి రావును చేయాలి. గోపాన్ పల్లిలో ఉన్న 400 ఎకరాల భూమిని కాపాడింది రేవంత్ రెడ్డి. కేటీఆర్ , రేవంత్ రెడ్డి ఒకటేనని బండి సంజయ్ అనడం విడ్డూరంగా ఉంది. డిలిమిటేషన్ కోసం చెన్నై పోతే ఒక్కటైనట్లేనా.దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగొద్దని రేవంత్ రెడ్డి పోరాటం చేస్తున్నాడని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

## సంపన్నులకు సామాన్యులకు సమభోజనం సన్న బియ్యం..



**-నిరుపేద కుటుంబంలో సన్న బియ్యం భోజనం చేసిన ప్రభుత్వ విప్..**

**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం మర్యాల గ్రామంలో మంగళవారం రోజు తెలంగాణ ప్రభుత్వం అందిచిన సన్న బియ్యంతో వండిన భోజనాన్ని నిరుపేద దళిత కుటుంబ సభ్యులతో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య కలసి భోజనం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం అందజేసిన సన్న బియ్యంతో పేద ప్రజల ఇంట్లో ప్రతి రోజు పండుగ చేసుకుంటున్నారని..ఈరోజు వారితో కలిసి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మలరామారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్యాస్ ధరలు పెంపు



**-ఒక్కో సిలిండర్ పై రూ.50 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం రాయితీ రూపంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ.**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

సామాన్య ప్రజల జీవన వ్యయానికి మరో ఎదురు దెబ్బ తగిలింది. గృహావ సరాలకు వినియోగించే వంటగ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా రూ.50 మేర పెంచింది. ఈ పెరిగిన ధరలు మంగళవారం నుంచే దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. ఈ నిర్ణయం తెలంగాణ రాష్ట్రంలోని సామాన్య వినియోగదారులపై , రాష్ట్ర ప్రభుత్వంపై కలిపి ప్రతినెలా భారీ ఆర్థిక భారాన్ని మోప నుంది. తెలంగాణ రాష్ట్రంలో గ్యాస్ వినియోగం గణనీయంగా ఉంది. అంచనాల ప్రకారం..రాష్ట్రంలోని వినియోగదారులు ప్రతి నెలా దాదాపు కోటి వరకు వంటగ్యాస్ సిలిండర్లను కొనుగోలు చేస్తున్నారు. ఈ ధరల పెరుగుదల నేరుగా వారిపై నెలకు అదనంగా రూ.50 కోట్ల భారాన్ని మోపనుంది. ఇది ఇప్పటికే అధిక ధరలతో సతమత మవుతున్న సామాన్య ప్రజలకు మరింత భారంగా మారనుంది. మరోవైపు..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ఈ ధరల పెరుగుదల కారణంగా అదనపు ఆర్థిక భారాన్ని ఎదుర్కోనుంది. ఈ పథకం కింద రాష్ట్రంలో దాదాపు 42.90 లక్షల మంది లబ్ధిదారులకు ప్రభుత్వం కేవలం రూ. 500కే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తోంది. కేంద్రం ధరలు పెంచినప్పటికీ..ఈ లబ్ధి దారులకు అదే ధరకు సిలిండర్‌ను సరఫరా చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే హామీ ఇచ్చింది. దీని ప్రకారం , పెరిగిన ఒక్కో సిలిండర్‌పై రూ.50 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం రాయితీ రూపంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనుంది. ఈ చర్యతో మహాలక్ష్మి పథకం లబ్ధిదారులపై ప్రస్తుత ధరల పెరుగుదల ప్రభావం ఉండదు. అయితే..దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా అదనంగా రూ. 21.45 కోట్లను భరించాల్సి ఉంటుంది. ఇతర వినియోగదారుల పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది. మహాలక్ష్మి పథకం పరిధిలోకి రాని దాదాపు 99.82 లక్షల మంది విని యోగదారులు ఈ ధరల పెరుగుదల కారణంగా తీవ్రంగా నష్టపోనున్నారు. వీరికి ఎలాంటి రాయితీ లేనందున..వారు కొను గోలు చేసే ప్రతి సిలిండర్ పై అదనంగా రూ.50 చెల్లించాల్సి ఉంటుంది. ఇది వారి నెలవారీ ఖర్చులపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది.

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**రామాయంపేట (మన వార్త ప్రతినిధి రాచర్ల నరేందర్)**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా ఉండేందుకు లబ్ధిదారులను ప్రోత్సహించాల హౌసింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగించుకోవాలనిమెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ యువతకు సూచించారు గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రామాయంపేట మండలం దామరచెరువు గ్రామంలో కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించారు., అనంతరం రామాయంపేటలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేశారు, రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ను ఆయన పరిశీలించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల , మోడల్ ఇంటి నిర్మాణ పనులపై ఆరా తీశారు. ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలపై అధికారులకు, సిబ్బందికి కీలక సూచనలు చేశారు. పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఇంటి నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ మోడల్ హౌసింగ్ పథకం ద్వారా పేదలకు మంచి గృహాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పనుల్లో ఆలస్యం లేకుండా, నాణ్యతతో కూడిన నిర్మాణం జరగాలని అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం రామాయంపేటలో రాజీవ్ యువ వికాసం పథకం హెల్ప్ డెస్క్ ను కలెక్టర్ సందర్శించారు. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.బీసీఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పుకొని, తమ ఆర్థికస్థితిని మెరుగుపరుచుకునేందుకు యువతకు సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తుందని యువత రాజీవ్ యువ వికాసం పథకం సద్వినియోగం చేసుకోవాలని, లబ్ధి పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, హౌసింగ్ అధికారులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**-ఎస్సై రాజేష్..**

**నిజాంపేట(మన వార్త ప్రతినిధి రాచర్ల నరేందర్)**

నిజాంపేట మండల ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని నిజాంపేట ఎస్ఐ బండి రాజేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ క్రైమ్ కు గురైనట్లయితే 1930 కు కాల్ లేదా పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినట్లయితే తప్పకుండా 100కు డయల్ చేసినట్లయితే తప్పకుండా న్యాయం చేస్తామని మండలంలో ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే పోలీస్ శాఖకు సమాచారం అందించాలన్నారు.

## పిల్లలు మంచి ప్రయోజకులు అయినప్పుడే తల్లిదండ్రులకు సంతోషం



**-సంఘ సేవకులు అయిత పరంజ్యోతి..**

**చేగుంట(మన వార్త ప్రతినిధి రాచర్ల నరేందర్) ఎప్పుడు 8**

చేగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్రఉపాధ్యాయుడిగా పని చేస్తున్న సుధాకర్ రెడ్డి కూతురు నిఖితారెడ్డి గ్రూప్ 1 ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 8వ ర్యాంకు, మల్టీజోన్ రెండో ర్యాంకు సాధించడం జరిగింది ఈ సందర్భంగా చేగుంట పాఠశాల ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి హాజరయ్యారు రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించిన నిఖితను శాలువా మెమెంటో తో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులకు పిల్లలు పుట్టగానే కలిగే సంతోషం కంటే, వారు మంచి ప్రయోజకులు అయినప్పుడే సంతోషం ఎక్కువగా ఉంటుందని, ఒక మారుమూల గ్రామంలో పుట్టి రాష్ట్రస్థాయిలో ఎనిమిదో ర్యాంకు సాధించడం చాలా గొప్ప విషయమని చాలా సంతోషకరమని, త్వరలో డిప్యూటీ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించి సమాజానికి మరింత సేవ చేయాలని, డిప్యూటీ కలెక్టర్ గా మంచి గుర్తింపు పొందాలని, రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన నిఖిత ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు కూడా భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిత పరంజ్యోతి తో పాటు చేగుంట ఎంఈఓ నీరజ, రాజేశ్వర్ సుధాకర్ రెడ్డి, రాధా ,రమ, చల్లా లక్ష్మణ్,సురేందర్, శారద, వెంకటేష్, భవాని, రేఖ, శ్రీవాణి, సరస్వతి, పులి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# యువతి అదృశ్యం పై కేసు నమోదు



**జహీరాబాద్, ఏప్రిల్ 8 (మన వార్తా):** తన కూతురు కనిపించడం లేదని ఓ తండ్రి జహీరాబాద్ పట్టణ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారు. జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని నాగుల కట్ట ప్రాంతంలో కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా నిర్ణా కు చెందిన హనుమంతరావు కుటుంభం నివాసం ఉంటున్నారు. తన కూతురు ప్రీతి (19) ఇంటి వద్ద నుండి చెప్పకుండా వెళ్ళిపోయి ఇంతవరకు ఇంటికి రాలేదని తండ్రి హనుమత్ రావు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నామని ఎస్ఐ అన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి దుర్మరణం..కుళ్లిపోయిన స్థితిలో మృతదేహం లభ్యం




**-మృతుడి వయసు 30 నుంచి 35 సంవత్సరాలు...**

**-మృతుడి వంటిపై నలుపు రంగు టీ షర్ట్..సిమెంటు కలర్ పాయింట్...**


**య ా దా ్ర ది భువనగిరి జిల్లా ఏప్రిల్ / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తేదీ 08-04-2025 మంగళవారం రోజు సమయం ఉదయం 11:20 గంటలకు ముందు అందాజా 30 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం రైలు పట్టాల పక్కన పడి నాగిరెడ్డిపల్లి-వలిగొండ రైల్వే స్టేషన్ల మధ్య గుర్తుపట్టకుండా కుళ్ళిపోయిన స్థితిలో ఉంది. మృతుడు నలుపు రంగు ఫుల్ టీ షర్ట్ , సిమెంట్ కలరు పాయింట్ ధరించి ఉన్నాడు మృతునికి కలిగిన ఏవో గుర్తు తెలియని బాధల కారణం లేక మరే ఇతర కారణాల వలన ఏదో ఒక రన్నింగ్ రైలు కిందపడి ఆత్మ చేసుకుని చనిపోయినట్లు అగు పించుచున్నదని రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. దీనిపైన నల్లగొండ రైల్వే స్టేషన్ స్టేషన్ సూపరిండెంట్ నవీన్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి. రామకృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుని గురించి ఏమైనా సమాచారం తెలిస్తే ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ నల్గొండ ఎస్సై ఫోన్ నెంబర్:8712658595 కు సమాచారం అందించగలరన్నారు.

## ప్రభుత్వం సరఫరా చేసే సన్నబియ్యంఎంతోనాణ్యమైనవి కల్వకుర్తి ఎమ్మార్వో



కల్వకుర్తి పట్టణంలోని రేషన్ షాపులలో ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్న బియ్యం లో ఒక క్వింటాలుకు ఒక కిలో పోర్టిఫైడ్ బియ్యం కలుపుతారు. పోర్టిఫైడ్ బియ్యం అనగా మైక్రో న్యూట్రిషన్ సప్లిమెంట్స్,ఫోలిక్ యాసిడ్,విటమిన్ బీ 12, ఐరన్ కు సంబంధించినవి కలుస్తాయి. బియ్యం కడిగేటపుడు ఇవి నీటిలో పైకి తేలుతాయి. కొద్దిసేపటికి కరుగుతాయి. దొడ్డు బియ్యం ఎక్కువగా ప్రజలు ఎవరు ఎక్కువగా తినలేదనీ కాబట్టి ఇట్టి విషయమై ప్రజలకు అవగాహన లేదు. ప్ర భ ు త్వ వి ు చ్చే న న్నబి య్య ాన్ని ప్లా స్టి క్ బియ్యంఅనుకొంటున్నారు. విటమిన్ల లోపం లేకుండా ఇవి తప్పక తినాలి అని ప్రజలందరికీ అవగాహన కొరకు కల్వకుర్తి ఎమ్మార్వో తెలియజేయడం జరిగింది.




# జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్




**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మాల రామారం మండలం మర్యాల గ్రామంలో మంగళవారం రోజు జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. మర్యాల గ్రామంలో ప్రతి గల్లీ ప్రతి వాడలో కలియ తిరుగుతూ గాంధీ , అంబెడ్కర్ చిత్రపటాలను రాజ్యాంగన్నీ చేతిలో పట్టుకొని ప్రజలందరికి అవగాహన కల్పించారు. ఇదే సందర్భంలో ఒక సీసీ రోడ్డును ప్రారంభించి మరొక సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడంమే ప్రభుత్వ లక్ష్యం గా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని నాయకులను కార్యకర్తలను కోరారు. గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యం అన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు అంబెద్కర్ గాంధీ పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన పవిత్ర గ్రంథం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఒక్కొకటి అమలుపరుస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన పథకాలను కూడా కొన సాగిస్తుందన్నారు. కానీ బిఆర్ఎస్ నాయకులు పింక్ మీడియా ద్వారా ప్రభుత్వం చేస్తున్న పనులను ఓర్వ లేక వ్యతిరేకమైన అంశాలను సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను తప్పులను సరిదిద్దుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధిని చేస్తున్నారని మన గ్రామాలలో కూడా ఎక్కడ ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకొని వస్తే తప్పకుండా అధికారులతో మంత్రులతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు.

## గంప లక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారాచెంచుమహేశ్వరికుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం



**కల్వకుర్తి.ఏప్రిల్ 8 మన వార్త ప్రతినిధి**

కడ్తాల మండల కేంద్రానికి చెందిన చెంచు లింగమ్మ మనవరాలు చెంచు మహేశ్వరి (30) కుటుంబానికి గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని డిసిసిబి డైరెక్టర్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. చెంచు మహేశ్వరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. అదేవిధంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేష్, మాజీ వార్డు సభ్యులు రామచంద్రయ్య, మంగళపల్లి నర్సింహా కంబాలపల్లి అంజి, గారితో కలిసి మృతురాలు మహేశ్వరి కుటుంబ సభ్యులకు రూ. 5, వేల ఆర్థిక సహాయాన్ని గంప వెంకటేష్ గుప్తా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముద్విన్ మాజీ సర్పంచ్ కుమారుడు మల్లేష్, నాయకులు సిద్ధిగారి వెంకటేష్, సిద్ది గారి దాసు, సిద్దిగారి సురేష్, కొప్పు కృష్ణ, రామకృష్ణ, మహేష్, రామకృష్ణ, ప్రశాంత్, కిరణ్, నరసింహ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# 444 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మరమ్మత్తులకు 2.55 కోట్లు మంజూరు



**-బి ఆర్ అంబేద్కర్ భవనం పూర్తిస్థాయిలో నిర్మాణం చేస్తాం..**

**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక సింగన్నగూడెం , ఇందిరమ్మ కాలనీలో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ హనుమంత రావు , గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ , ఆడిషనల్ కలెక్టర్ వీరా రెడ్డి , అధికారులతో కలసి మంగళవారం రోజు పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇక్కడ 444 ఇండ్లు ఉన్నాయని , మంత్రితో మట్లాడి 2.55 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అన్ని మౌలిక వసతులు వాటర్ సప్లై , డ్రైనేజీ , కరెంట్ పనులు త్వరలో పనులు పూర్తి చేసి లబ్దిదారులకు అందజేయడం జరుగు తుందన్నారు. అనంతరం భువనగిరి పట్టణం పరిధిలోని సింగన్న గూడెం లోగల బి ఆర్ అంబేద్కర్ భవనాన్ని పరిశీలించి పెండింగ్ లో ఉన్న పనులు అన్ని త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ హనుమంత రావు , గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ , జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , ఏవ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా బాబురావు , కమిటీ సభ్యులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మ్యాథమాటిక్స్ ఒలంపియాడ్ లో మొలంగూర్ విద్యార్థిని ప్రతిభ



**శంకరపట్నం: ఎప్రిల్08(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న నరెడ్ల భాస్కర్-అనిత దంపతుల కూతురు సుస్మిత విశేష ప్రతిభ కనబరిచింది. ఆల్ఫోర్స్ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యాథమాటిక్స్ ఒలంపియాడ్ లో జిల్లాస్థాయిలో 10వ ర్యాంకు,జాతీయస్థాయిలో 387వ ర్యాంక్ సాధించినందుకు జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులు,మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ విద్యార్థినిని,గైడ్ టీచర్ లక్ష్మిని అభినందించారు. ఈ విద్యా సంవత్సరం పాఠశాల పేరును నిలబెట్టిన పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈసందర్భంగా విద్యార్థిని సుష్మిత ను గ్రామస్తులు అభినందించారు.

# నాణ్యమైన సరుకు అని అధికారుల రాజముద్ర



**కల్వకుర్తి. ఏప్రిల్ 8. ప్రతినిధి**

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో వ్యవసాయ మార్కెట్ అధికారులు నెల క్రితమే వేరుశనగ చివరిదశకుచేరిందనిప్రకటించినప్పటికీ విచ్చలవిడిగా రోజుకు 10 నుండి 17 లారీల వేరుశనగ మార్క్ ఫెడ్ నా ఫైడ్ కి ఎలా వస్తుందోనని కల్వకుర్తి పట్టణంలోచర్చనీయాంశమయ్యింది. మార్క్ ఫెడ్, నా ఫైడ్ కుసంబంధించినయంత్రాంగంలో పై స్థాయి నుండి కిందిస్థాయి వరకు అంతా అవినీతిమయం అయ్యిందని 4 వేల రూపాయలకు కూడా విలువ లేని వేరుశెనగ ను అధికారుల కనుసైగల్లోనే 6783 రూపాయల ధరకట్టిదళారులనుపెట్టిపోషిస్తున్నారని రోజుకు లక్షల్లో అవినీతి జరిగిన ప్రశ్నించే గొంతుక లేకపోవడంతో మార్కిఫేడ్,నాఫెడ్అధికారులురెచ్చిపోతున్నారని ఓ రికార్డ్ గ్రేటర్ వ్యాపారివీరిభాగవతాన్నిబయటపెట్టారు. అ రికార్డ్ గ్రేటర్ వ్యాపారిని సైతం ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టడానికి పిలుపు వచ్చిందని కాగా పాసుపుస్తకాల యజమాని బ్యాంకు ఖాతాలోరూపాయలు జమ చేస్తారని వారిని వేడుకోవాలని ఈ అవినీతి లో నా ప్రమేయం వద్దని ఇందులో నేను రానని ఆయన సున్నితంగా తిరస్కరించినట్టు సమాచారం. స్థానికవ్యవసాయ మార్కెట్ కి రాని వేరుశనగ లారీలకు లారీలు గోదాం వద్ద దిగుమతికి సిద్ధంగా ఉండడంతో ఇది చూసిన వ్యవసాయ మార్కెట్ లో ఉన్న వ్యాపారులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కాగా చిట్ట చివరకు ఎక్కడో ఓచోట అమ్ముకోకుండా నిల్వ ఉంచుకొని అన్ని ప్రమాణాలు కలిగిన నిజమైన రైతులు వేరుశనగ అమ్మకానికి తెచ్చి రోజులు గడుస్తున్న వారి వేరుశనగ కొనేందుకు ముఖం చాటిస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నాణ్యమైన సరుకు అని రాజముద్ర వేసిన ఈ వేరుశనగను జిల్లా స్థాయి అంతకంటే ఉన్నత స్థాయి అధికారులు పర్యవేక్షించి,ఫుడ్ కార్పొరేషన్ ఇండియా తరహాలో కట్టు దిట్టమైన నిబంధనలను పాటిస్తూ వేరుశనగ నాణ్యత ప్రమాణాలనుపర్యవేక్షించాలని పట్టణంలో పలువురు రైతన్నలు డిమాండ్లు చేస్తున్నారు.

## బిఆర్ఎస్ , బిజెపి పార్టీలకు బిగ్ షాక్,కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



**కమలాపూర్ ఏప్రిల్ 08(మన వార్త ప్రతినిధి ఏలిమి రాజు)** హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో బిఆర్ఎస్ , బిజెపి పార్టీలకు చెందిన నాయకులు , మహిళా నాయకురాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మారపల్లి మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రణవ్ బాబు గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రణవ్ బాబు మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ప్రజలకు చేసింది ఏమి లేదు అన్నారు. కల్యాణలక్ష్మి చెక్కులు మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులు రిలీజ్ అయ్యి ఉండి కూడా లబ్దిదారులకు పంచటానికి కూడా సమయం తీసుకోవడం లేదు కౌశిక్ రెడ్డికి రీల్స్ మీద వున్న శ్రేద్ద ప్రజల మీద లేదు అని అన్నారు ఈ చేరికల కార్యక్రమం లో అంకుషావలి , కొండ తిరుపతి, బుర్ర రవి , కొండ సతీష్ , సిరికొండ ధనలక్ష్మి, ఎర్రబెల్లి ఇందిరా, మాడిశెట్టి భారతి మరియు వంద మందికి పైగా పార్టీలో చేరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్ యుఐ నాయకులు మరియు మహిళా నాయకులు పాల్గొని విజయవంతం చేసారు.

## హనుమకొండలో బస్సు బోల్తా..



**హసన్ పర్తి ఏప్రిల్ 08(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం చింతగట్టు రింగ్ రోడ్డు బ్రిడ్జి వద్ద మంగళవారం ఉదయం ఆర్టీసీ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న 15 మంది ప్రయాణికులు గాయపడ్డారు. ఒంగోలు నుంచి ఆదిలాబాద్ వెళ్లే లహరి బస్సుగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108లో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

## టిడబ్ల్యూజేఎఫ్ నూతన సభ్యులకు సభ్యత్వాల స్వీకరణ...




**జమ్మికుంట, ఏప్రిల్ 8(మనవార్త)** జమ్మికుంట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పనిచేస్తుందని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, అరికిల్ల భానుచందర్ అన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కమిటీ సమావేశం నియోజకవర్గ అధ్యక్షులు యోహన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన నాయకులు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా టిడబ్ల్యుజేఎఫ్ పనిచేస్తుందని, వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ పనిచేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో జర్నలిస్టులు సమస్యల పైన నిరంతరం అధ్యయనం చేస్తూ స్థానిక అధికారులకు,ప్రజాప్రతినిధులకు ఎప్పటికప్పుడు వినతి పత్రాలు అందజేస్తూ,వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పోరాటాలు చేస్తూ జర్నలిస్టులకు రావాల్సిన న్యాయమైన డిమాండ్ల కోసం పనిచేస్తుందని అన్నారు. అనంతరం టి డబ్ల్యూ జే ఎఫ్ నూతన జర్నలిస్టు సభ్యులకు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



## పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం



**-రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్....**

**ములుగు ఏప్రిల్ 8 మనవార్త** అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల వివరాలను సేకరిస్తున్నామని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.మంగళవారం మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామంలో అకాల వడగళ్ల వాన కారణంగా దెబ్బతిన్న పంటలను అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ నష్టపోయిన రైతులను నష్టపోయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ నష్టపరిహారం అందే విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందావద్దని, దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించి వెంటనే తమకు అందజేయాలని సంబంధిత వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న పంటల వివరాలను అందచేయాలని ఆదేశించడం జరిగిందని, నష్టపోయిన రైతుల వివరాలను సేకరిస్తున్నామని వివరించారు.అనంతరం మల్లూరు లోని శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామీ దేవాలయంను కలెక్టర్ సందర్శించి, మే నెలలో జరుగనున్న బ్రహ్మోత్సవాలకు కావలసిన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి క్రయ విక్రయాలకు పాల్పడుతున్న యువకుల అరెస్టు




**హనుమకొండ జిల్లా ఏప్రిల్ 08(మనవార్త ప్రతినిధి):** గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు గంజాయిని కొనుగొలు సేవించిన మైనర్ బాలుడితో సహ మరో ఆరుగురుని హన్మకొండ పోలీసులు మంగళవారం అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు 180గ్రాముల గంజాయితో పాటు ఒక సెలఫోన్, రెండు ద్విచక్రవాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ అరెస్టుకు సంబంధించి హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ ఈ కేసులో ప్రధాన నిందితులు భూపాల్ పల్లి జిల్లాకు చెందిన మోతే మణికంఠ వయస్సు 25, కోటగిరి రోహిత్ వయస్సు 25 లు సులభంగా డబ్బు సంపాదించానికున్నారు. ఇందుకోసం నిందితులు ద్విచక్ర వాహనంపై ఒడిషా రాష్ట్రం కల్మీల గ్రామానికి వెళ్ళి అక్కడ నాగరాజు అనే వ్యక్తి వద్ద నిందితులు ఆర కిలో గంజాయి కొనుగోలు చేసారు. కోనుగొలు చేసిన గంజయిలో రోహిత్ కొంత మొత్తాన్ని తీసుకున్నాడు. మిగితా గంజయిని మరో నిందితుడు మోతే మణికంఠ నిన్నటి రోజున తన వద్ద వున్న గంజాయిని విక్రయించేందుకు హనుమకొండకు రావడంతో పోలీసులకు అందిన సమచారం మేరకు మోతే మణికంఠను హన్మకొండ పోలీసులు అదుపులో తీసుకొని బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో గంజాయిని గుర్తించి పోలీసులు నిందితుడిని పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా నిందితుడు ఇచ్చిన సమాచారం గంజాయి విక్రయించిన మరో నిందితుడు రోహిత్‌తో పాటు గంజాయిని కొనుగోలు చేసిన మైనర్ బాలుడితో పాటు మేకల అవినాష్, శనిగరపు అభిలాష్, కాంతాల రాజిరెడ్డి,ఓదెల అరుణ్‌లను అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు ఒడిషా చెందిన నాగరాజుతో పాటు, వడ్డెపల్లి ప్రాంతానికి చెందిన తాళ్ళపెల్లి చిన్ను ప్రస్తుతం పరారీలో వున్నారు.నిందితులను పట్టుకొవడం ప్రతిభ కనబరిచిన హన్మకొండ ఇన్స్‌స్పెక్టర్ సతీష్, ఎస్.ఐ పరుశురాములు, ఆడ్మిన్ ఆశోక్‌కుమార్, కానిస్టెబుల్ అనిల్,సతీష్,కిరణ్‌లను ఏసిపి అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ ప్రచారం కార్యక్రమం...




**ఇల్లంతకుంట, ఏప్రిల్ 8(మనవార్త)**ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు శ్రీరాములపల్లి గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టి వాడవాడలా తిరుగుతూ జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రతిజ్ఞ కార్యక్రమం ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర నిర్వహించారు. రామారావు శ్రీరాములపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్.. అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అంబేద్కర్‌ను అవమానిస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేయడానికే ఈ కార్యక్రమం చేపట్టాం అన్నారు. ప్రతి వాడవాడలో ఇంటింటికి మన రాజ్యాంగ అవశ్యకతను తెలుపుతూ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరకంగా నిరసనలు తెలిపి ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నాం అన్నారు.గాంధేయ మార్గంలో ఊరురా పాదయాత్ర లో జాతీయ జెండా తో మహాత్మా గాంధీ చిత్ర పటం,అంబేద్కర్ చిత్రపటం భారత రాజ్యాంగం ప్రదర్శించి నిరసన వ్యక్తం చేస్తున్నాం అన్నారు.రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే దేశమనగడ సాధ్యం అన్నారు. కేంద్రంలోని బిజెపి రాజ్యాంగ విలువలను కాలరాస్తుందన్నారు. మన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి అని కార్యక్రమంలో పాల్గొన్న వాళ్ళందరూ ప్రమాణం చేశారు. ఎస్సీ వర్గీకరణ చేసాం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేశాం. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్తూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 200 ల యూనిట్ల ఉచిత విద్యుత్తు ,500 కి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు మేకల సురేష్ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ ఓదెలు యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజు, సంతోష్ ,పద్మయ, రామస్వామి, రాజేశ్వరరావు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ హక్కులు కాపాడుకోవడం మనందరి బాధ్యత: వొడితల ప్రణవ్



**-రాజ్యాంగ విలువలు కాపాడాలి...**

**-గ్రామాల్లో జోరుగా జై భీం,జై బాపు,జై సంవిధాన్ కార్యక్రమాలు..**

**జమ్మికుంట, ఏప్రిల్ 8(మనవార్త)** ఏఐసీసీ పిలుపు మేరకు గ్రామాల్లో వాడ,వాడల జై భీమ్,జై బాపు,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పేరుతో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న పాదయాత్రలకు విశేష స్పందన లభిస్తుందని,స్వచ్ఛందంగా ప్రజలు పాల్గొంటున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం నాడు ఇల్లందకుంట మండల కేంద్రంలో ఆయన పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రలో భాగంగా దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన గాంధీని,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ను స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి పాదయాత్ర ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా బిజెపి నాయకులు రాజ్యాంగ అవహేళనలకు పాల్పడుతున్నారని,దేశంలో న్యాయ సమానత్వం కోసం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర మంచి సత్ఫలితాన్ని ఇచ్చిందని అదే స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీ సైనికులుగా మేము అందరం తీసుకుంటామని తెలిపారు. పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యల పట్ల వెంటనే క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దేశ సమగ్రత కోసం కాంగ్రెస్ పాటుపడితే మతవిద్వేషాలు రెచ్చగొట్టి బిజెపి దేశ సమగ్రతకు భంగం కలిగిస్తుందని అన్నారు.ఇది ఇలాగే కొనసాగితే భారత రాజ్యాంగానికి ముప్పు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏసీబీ వలకు చిక్కిన కమ్యూనిటీ కో -ఆర్డినేటర్..



**జమ్మికుంట, ఏప్రిల్ 8(మనవార్త)** జమ్మికుంట పట్టణంలోని ఐకేపీ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. కమ్యూనిటీ కో ఆర్డినేటర్ సురేష్ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. మండలానికి వీవోఏ స్వప్న తన జీతం డబ్బులు ఇవ్వాలని సురేష్ ను కోరగా, లంచం డిమాండ్ చేశారు. దీంతో ఆమె ఏసీబీ అధికారులకు సమాచారం అందించింది. మంగళవారం సురేష్ కు డబ్బులు ఇస్తున్న సమయంలో రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.